RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పనిచేయుటకు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని

అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

వార్త KKR NEWS

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, గురువారం 18-1 -2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 119 పేజీలు : 4 వెల : 5-00



## ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

అద్దంకి దయాకర్ బదులు మహేశ్ కుమార్ గౌడ్

పిన్న వయసులో బల్మూరి వెంకట్‌కు అవకాశం

2లో



2లో

## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- వివరాలు సేకరించి సమస్యలు అధ్యయనం చేస్తాం
- అన్ని అంశాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తం
- ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి

## తెలుగు రాష్ట్రాలకు ఐపీఎస్‌ల కేటాయింపు

ఢిల్లీ,జర్నలిస్ట్ వార్త తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారుల్ని కేటాయిస్తూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు.. తెలంగాణకు ఆరుగురిని కేటాయించింది. ఈ అధికారులంతా 2022 బ్యాచ్‌కు చెందిన వాళ్లు.

తెలంగాణకు అయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయిని కేటాయించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అదనంగా ఐపీఎస్



అధికారులను కేటాయించాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది.

## గవర్నర్ కోటా స్థానాలపై పీటముడి

- ఇప్పుడప్పుడే ప్రతిపాదనలు పంపొద్దు
- హైకోర్టులో కేసు తేలాకనే నిర్ణయం
- రాజ్‌భవన్ ప్రకటనతో గవర్నర్ కోటాకు బ్రేక్

హైదరాబాద్,జనవరి17 **జర్నలిస్ట్ వార్త** : తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు తీసుకోరాదని నిర్ణయించారు. హైకోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. పిటిషన్లపై తీర్పు వరకు వేచి ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ పేర్లను కేబినెట్ నామినేట్ చేస్తూ



ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. అయితే, ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదం తెలుపలేదు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాగా..

- మిగతా 2లో పేజిలో



2లో

## కొడుకు పెళ్లి పత్రికని పవన్‌కి అందించిన వైఎస్ షర్మిల..

- వైఎస్ఆర్ కుటుంబంలోచాలా ఏళ్ళ తరువాత పెళ్లి సందడి
- వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహ వేడుక
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి పెళ్లి పత్రికని

## హైదరాబాద్‌లో ఆదానీ గ్రూప్ భారీ పెట్టుబడి

రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన సంస్థ

దావోస్ వేదికగా సిఎం సమక్షంలో ఎంవోయూలు



హైదరాబాద్,జనవరి17**జర్నలిస్ట్ వార్త** అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ. 12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడు లపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. చందనవెల్లిలో డేటా సెంటర్



క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు అదానీకానెక్స్ డేటా సెంటర్ రూ. 5వేలకోట్లు పెట్టుబడి పెట్టనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తెలంగాణలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో రూ. 14వందల

- మిగతా 2లో పేజిలో

## దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి

మిగతా 2లో



- కొచ్చిలో రూ.4,000 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
- కోస్టల్ సిటీ సామర్థ్యం పెంచేందుకు కృషి
- గురువాయూరు దర్శనం అదృష్టం అన్న మోడీ
- సురేశ్ గోపి కూతురు పెళ్లికి హాజరు



కొచ్చి,జనవరి17 **జర్నలిస్ట్ వార్త** కేరళలోని కొచ్చిలో రూ. 4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధ వారంనాడు ప్రారంభించారు. ప్రధాని ప్రారంభించిన మూడు ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 'న్యూ డ్రై డాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్), కొచ్చిలోని పుదువ్వాపీన్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్పీజీ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ సందర్భంగా కొచ్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ , తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేరళలో ప్రారంభించిన కొత్త ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టులపై మాట్లాడుతూ, కొచ్చి వంటి కోస్టల్ సిటీల సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు

. దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వసతులను మరింత పటిష్టం చేయడం, పోర్టుల అనుసంధానాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మారుతున్న తరుణంలో మన సముద్ర శక్తిని కూడా పెంచుకుంటు న్నామని, ఇందుకు ఉదాహరణగా కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామని అన్నారు. నూతన మౌలిక వసతుల కల్పన ద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరగనుందని చెప్పారు. నౌకా నిర్మాణం, మరమ్మతులు, ఎల్పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్ద డ్రై డాక్‌గా కొచ్చి నిలుస్తుందన్నారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజుల క్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించినప్పుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్న విషయాన్ని ప్రస్తావించాను. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు కేరళ వచ్చి త్రిప్రయర్ శ్రీ రామస్వామి ఆలయంలో ప్రార్థనలు చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు.

# దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి

(మొదటి పేజి (తరువాయి)

ప్రధాని తన రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం త్రిసూరులోని గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు, బీజేపీ నేత సురేష్ గోపి కుమార్తె వివాహ కార్యక్రమంలోనూ మోదీ పాల్గొన్నారు. కాగా, ప్రధాని మోదీ కేరళలో పర్యటించడం గత రెండు వారాల్లో ఇది రెండవది. ఈ సందర్భంగా మలయాళ నటుడు సురేష్ గోపీ పెద్ద కూతురు భాగ్య సురేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ల వివాహం బుధవారం ఉదయం 8.45 గంటలకు త్రిసూర్‌లోని గురువాయూర్ ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. కేరళ పర్యాటనలో ఉన్న ఆయన త్రిసూర్‌కి వచ్చారు. సురేష్ గోపీ కుమార్తెను, అల్లుడిని ఆశీర్వదించి, వరమాలలు అందించారు. మోదీరాకతో ఆలయం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వీడియో దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మోదీ మాట్లాడారు. అనంతరం వారితో ఫొటోలు తీసుకున్నారు. ఆ తర్వాత మరో 30 జంటలను ఆశీర్వదించిన మోదీ, వేదిక నుంచి వెళ్లిపోయారు. ఓవైపు అయోధ్యలో రామ మందిరం పూజ కార్యక్రమాలు జరుగుతుండగా.. ప్రధాని సమయాన్ని వెచ్చించి ఈ వివాహానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి



హాజరయ్యేందుకు ప్రధాని తొలుత కొచ్చి నుంచి హెలికాప్టర్‌లో గురువాయూర్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో గురువాయూర్ ఆలయానికి చేరుకున్నారు. వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ ఆలయాన్ని సందర్శించిన అనంతరం వేదిక వద్దకు చేరుకున్నారు. మోదీ సాంప్రదాయ దుస్తుల్లో ధోతీ, షర్ట్‌లో కనిపించారు. ఈ వివాహ వేడుకకు నటుడు మోహన్‌లాల్, మమ్ముట్టి, దిలీప్, ఖుష్బు వంటి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వీరితోపాటు దుల్కర్ సల్మాన్, టోవినో థామస్, కుంజకో బోబన్ సహా పలువురు సినీ ప్రముఖులు,

రాజకీయ నేతలు కూడా వివాహానికి హాజరయ్యారు. వివాహ వేడుకలో వధువు భాగ్య సురేష్ ఎరుపు రంగు కాంచీపురం చీరను ధరించగా, వరుడు శ్రేయాస్ మోహన్ కేరళ ధోతీ, శాలువాలో కనిపించారు. వీరి వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం జరిగింది.

# ఎమ్మెల్సీ నామినేషన్లకు నేడే చివరి రోజు

హైదరాబాద్,జనవరి17ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గురువారంతో గడువు ముగియనుంది. రెండు స్థానాలకు విడివిడిగా నోటిఫికేషన్లు విడుదల కావడంతో రెండు పదవులకు విడివిడిగా ఎన్నికల ప్రక్రియ జరుగనుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్‌కు మాత్రమే ఎమ్మెల్సీ పదవులను గెల్చుకునే అవకాశం ఉంది. రెండు పోస్టులకు కాంగ్రెస్ అధిష్టానం తమ అభ్యర్థులను అదికారికంగా ప్రకటించింది, కాంగ్రెస్ పార్టీ మార్క్ ట్విస్టులు ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా ఖరారులో కనిపించాయి. ఎమ్మెల్యే కోటాలో రెండు స్థానాలకు అద్దంకి దయాకర్, బలమూరి వెంకట్ పేర్లను ఖరారు చేసినట్లుగా మంగళవారం వారికి ఏఐసీసీ నుంచి సమాచారం వచ్చింది. అయితే బుధవారం విడుదలయిన జాబితాలో మాత్రం బలమూరి వెంకట్ తో పాటు మహేష్ కుమార్ గౌడ్ పేరు ఉంది. దీంతో అద్దంకి దయాకర్‌కు షాక్ తగిలినట్లయింది. అద్దంకి దయాకర్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లేదా వరంగల్ ఎంపీ టిక్కెట్ ఇస్తారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. బల్మూరి వెంకట్, మహేష్ కుమార్ గౌడ్ పేర్లను ఖరారు చేస్తూ కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన విడుదల చేసింది. గురువారంతో ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు గడువు ముగియనుండగా.. బుధవారం అభ్యర్థులను ప్రకటించింది. అయితే, చివరి వరకు కూడా అద్దంకి దయాకర్‌కే ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం ఖరారు అని ప్రచారం జరుగగా.. తాజాగా సీన్ రివర్స్ అయ్యింది. అంతేకాదు.. మంగళవారం




నాడు పార్టీ పెద్దలు సైతం అద్దంకి దయాకర్‌కు ఫోన్ చేసి నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారని ప్రచారం సాగింది. దీంతో ఆయన అనుచరులు సంబరాలు చేసుకున్నారు. దయాకర్ కూడా ఆనందం వ్యక్తం చేశారు. కానీ, ఈ సంబరాలు, అనందం గంటల్లో ఆవిరయ్యాయి. కాంగ్రెస్ ప్రకటించిన జాబితాలో దయాకర్ పేరు మిస్ అయ్యి.. మహేష్ కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే కోటాలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికకు అసెంబ్లీ కార్యదర్శి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. నామినేషన్ల గడువు గురువారంతో ముగియనుండగా.. 29న రెండు స్థానాలకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే కౌంటింగ్ నిర్వహించి.. ఫలితాలను ప్రకటిస్తారు. ఒకవేళ ఇద్దరు మాత్రమే నామినేషన్ వేస్తే..ఏకగ్రీవం అయ్యే ఛాన్స్ ఉంది.


# హైదరాబాద్‌లో ఆదానీ గ్రూప్ భారీ పెట్టుబడి

(మొదటి పేజి (తరువాయి)

కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌లోని కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలలో అదానీ గ్రూప్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రూ. 1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సహాయాన్ని అందజేస్తుందని గౌతమ్ అదానీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ సీఎం రేవంత్‌తో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్‌తో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో 12వేల 400 కోట్ల పెట్టుబడులు పెట్టను న్నట్లు ప్రకటించినట్లు సమాచారం. సిఎం వెంట మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, ఉన్నతస్థాయి అధికారుల బృందం కూడా ఉంది.

# ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ ప్రకటిస్తాం

– నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ: ఫిబ్రవరిలో మెగా డీఎస్సీ ప్రకటించి త్వరలోనే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్–2 పరీక్షను కూడా నిర్వహిస్తామన్నారు. పకడ్బందీగా పోటీ పరీక్షలు నిర్వహించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. రాబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చించి త్వరలోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు తులం బంగారం కూడా అందజేస్తామని వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు మంత్రి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఇక నుంచి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెకులతో పాటు పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర ప్రభుత్వ పథకాల్లో అధికారులే పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో ఆరు గ్యారెంటీలను 100 శాతం అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

### శ్రీశైలం ఆలయ పరిసరాల్లో ఆహ్లాద వాతావరణం పెంచేందుకు విస్తృత చర్యలు

శ్రీశైలం : మల్లికార్జునస్వామి వెలసిన పుణ్యక్షేత్రం శ్రీశైలం పరిసరాల్లో ఆహ్లాదవాతావరణం పెంచేందుకు ఆలయ అధికారులు విస్తృతంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుల్లో భాగంగా ఆలయ క్షేత్రపరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం ఆలయ గోశాల

లో ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణి రెడ్డి, కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, ఉద్యానవన అధికారి ఎస్. లోకేష్, వేదపండితులు తదితరులు పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు, ఆహ్లాదకర వాతావరణం పెరుగుదలకు ఆలయ పరిసరాల్లో మామిడి, సింహాచలం సంపెంగి, సపోటా పనస, నేరేడు మొక్కలను నాటినట్లు అధ్యక్షులు తెలిపారు. ఇటీవల బాహ్యవలయ రహదారిలో కానుగ, రావి, మర్రి, జువ్వి, వేప, నేరేడు మొక్కలను నాటామని వెల్లడించారు.

# ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

హైదరాబాద్,జనవరి17

ధరణి కారణంగా భూసమస్యలు పెరిగాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణిపై ఏర్పాటైన కమిటీ సభ్యుడు కోదండరెడ్డి చెప్పారు. సచివాలయంలో ధరణి పోర్టల్, రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై కమిటీ రెండో సమావేశం జరిగింది. ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై కమిటీ దృష్టి సారించిందని కోదండ రెడ్డి చెప్పారు. ఎంతకూ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా త్వరలోనే కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేయనుందన్నారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి.. ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా వివరాలు తెప్పించుకొని ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పరిష్కార మార్గాలు కనుగొంటామని అన్నారు. ధరణి పేరుతో రైతులకు అనేక సమస్యలు తెచ్చిపెట్టిందని కోదండరెడ్డి ఆరోపించారు. ధరణి సమస్యలపై కమిటీ మెంబర్లు.. అధికారులకు సమాచారం అడిగారు. ఇందుకుగానూ వారు సీసీఎల్‌ఏపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ధరణితో వచ్చిన భూ సమస్యల పరిష్కారం బుధవారం నుంచే ప్రారంభమైనట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సీసీఎల్‌ఏ కార్యాలయంలో రాబోయే సమావేశాలు ఉంటాయన్నారు. కోదండ రెడ్డి మాట్లాడుతూ.. 'ధరణిలో సమస్యలు గుర్తించే పని మొదలైంది. ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తాం. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా మా కమిటీ పని చేస్తుంది. వచ్చే సోమవారం సీసీఎల్‌ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం. పోర్టల్‌లో 35 సమస్యలున్నట్లు గుర్తించాం. ధరణి స్థానంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపోజల్‌పై అధ్యయనం చేయాల్సి ఉంది' అని అన్నారు. సోమవారం రోజున కమిటీ మూడో సమావేశం సీసీఎల్ ఏ ఆఫీసులో జరుగుతుందని, ఆ రోజు తాము తీసుకోబోయే చర్యలపై వెల్లడిస్తామని కోదండరెడ్డి తెలిపారు. సమావేశంలో ధరణి కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ , మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటా స్థానాలపై పీటముడి

(మొదటి పేజి (తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే, తమ పేర్లను ఆమోదించకపోవడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 171 ప్రకారం.. తమను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసిందని.. గవర్నర్‌కు తిరస్కరించే హక్కు లేదని వాదించారు. ఆయా పిటిషన్లపై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ అడ్డుకోలేంటూ శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరఫు కౌన్సిల్ కోర్టుకు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు పిటిషన్ మెంటేనబిలిటీపై విచారణ జరుపుతామని పేర్కొంటూ విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

మొత్తంగా గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ ఇలా షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. గతంలోనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు. అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్‌కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో ... ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడప్పుడే ఉండదని తేలిపోయింది.

# తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటాసెంటర్

## వెబ్ వెర్క్ రూ. 5,200 కోట్ల పెట్టుబడులు
## సిఎం రేవంత్ సమక్షంలో ఎంవోయూ ఖరారు

హైదరాబాద్,జనవరి17(ఆర్ఎన్ఎ): తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వెర్క్స్ రూ.5200 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐరన్ మౌంటేన్ సీఈవో విలియం మీనీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ.5200 పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్–హెవీ డేటా సెంటర్‌లో ఇప్పటికే ఈ కంపెనీ రూ.1,200 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీనికి అదనంగా 4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే కొన్ని సంవత్సరాలలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు ఈ ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో డేటా



సెంటర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటీ రంగం అత్యున్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. పెట్టుబడిదారులు అందుకు అవసరమైన విద్యుత్తును కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని అన్నారు. ఇదంతా తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు, తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసీపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటి చెపుతోందన్నారు. ÷లంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటెన్ ఆనందం వ్యక్తం చేసింది. 'తెలంగాణ రాష్ట్రాని స్పష్టమైన ప్రాధాన్యతలున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మా డేటా సెంటర్‌లలో 100? పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నాము. దీనిని భారతదేశంలో విస్తరించాలని చూస్తున్నాం. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు మరియు పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించటం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చిందని విలియం మీనీ అన్నారు.

## కొడుకు పెళ్లి పత్రికని పవన్‌కి అందించిన వైఎస్ షర్మిల..

వైఎస్‌ఆర్ కుటుంబంలో చాలా ఏళ్ళ తరువాత పెళ్లి సందడి కనిపించబోతుంది. వైఎస్ షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహ వేడుక వచ్చే నెల జరగబోతున్న సంగతి తెలిసిందే.

అట్లూరి ప్రియాతో వైఎస్ రాజారెడ్డి వివాహం ఫిబ్రవరి 17న జరగబోతుంటే, నిశ్చితార్థం వేడుక ఈనెల 18న జరగనుంది. ఇక కుమారుడి పెళ్లి పిలుపులను మొదలు పెట్టిన షర్మిల.. వరుసగా అందరికి పెళ్లి పత్రికని అందజేస్తూ వస్తున్నారు.

ఈక్రమంలోనే తన అన్నయ్య ఏపీ సీఎం జగన్‌కి, టీడీపీ అధినేత చంద్రబాబుకి కూడా కొడుకు శుభలేఖని అందజేశారు. తాజాగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కూడా పెళ్లి పత్రికని అందజేశారు. హైదరాబాద్ లోని తన నివాసంలో పవన్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న షర్మిల.. కుమారుడి రాజారెడ్డి పెళ్లికి హాజరు కావాలంటూ శుభలేఖని అందజేశారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

వైఎస్ కుటుంబంలోకి కోడలిగా రాబోతున్న అట్లూరి ప్రియా బ్యాక్ గ్రౌండ్ గురించి మాట్లాడుకుంటే.. ఆమె బ్రదర్ అనిల్ స్నేహితుడు అట్లూరి శ్రీనివాస్ కుమార్తె అని సమాచారం. అమెరికాలో బ్రదర్ అనిల్ కు సంబంధించిన వ్యాపార లావాదేవీలు చూసుకోవడంతో పాటు ఓ కన్సల్టెన్సీ సంస్థని కూడా అట్లూరి శ్రీనివాస్ నడిపిస్తున్నట్లు సమాచారం. ఇక ఇద్దరి మధ్య ఉన్న స్నేహాని ఇప్పుడు ఈ పెళ్లితో బంధుత్వంగా మార్చుకోబోతున్నారు.

వైఎస్ రాజారెడ్డి హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం యూఎస్ వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడ ఎంఎస్ చేస్తున్న సమయంలోనే రాజారెడ్డికి ప్రియాతో పరిచయమైనట్లు సమాచారం. ఆ పరిచయం కాస్త స్నేహం, ప్రేమ అంటూ ఇప్పుడు పెళ్లి వరకు చేరినట్లు తెలుస్తుంది. ఇక అమెరికాలో చిగురించిన ఈ ప్రేమ.. రాజస్థాన్ లో పెళ్లి బంధంగా మారబోతుందని సమాచారం.

## అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠకు శరద్ పవార్ దూరం

%ముంబయి: అయోధ్య రామ మందిరంలో జనవరి 22న జరిగే ప్రతిష్ఠాపన కార్యక్రమానికి తాను హాజరు కావడం లేదని ప్రముఖ రాజకీయ నాయకుడు శరద్ పవార్ తెలిపారు. ఆహ్వానం పంపించినందుకు రామమందిరం ట్రస్టుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రాణప్రతిష్ఠకు పెద్ద సంఖ్యలో భక్తులు అయోధ్యకు వస్తున్నందున దర్శనం పొందడం సులభం కాదని అన్నారు. జనవరి 22 తర్వాత దర్శనం పొందడం సులభం అవుతుందని ఆయన చెప్పారు. త్వరలో అయోధ్యను దర్శిస్తానని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజల విశ్వాసానికి, భక్తికి రాముడు ప్రతీక అని శరద్ పవార్ అన్నారు. "అయోధ్యలో జరిగే కార్యక్రమం కోసం రామభక్తులలో విపరీతమైన ఉత్సాహం ఉంది. వారు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుంటున్నారు. ఈ చారిత్రాత్మక సందర్భం నాకు ఆనందాన్నిస్తోంది.

# మేడారం జాతర పనులు త్వరితగతిన పూర్తి చేయాలి




ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తాడ్వాయి మండలం మేడారం జాతర అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీశాఖ, పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం మేడారంలో పర్యటించిన మంత్రి పనుల పురోగతిపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కతో కలసి వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆర్ అండ్ బి, పిఆర్, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ డబ్ల్యూఎస్ పనులు త్వరితగతిన చేపట్టి, జనవరి 30వ తేదీలోపు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీశాఖ అధికారులు మేడారం వచ్చే దారులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని శాఖల వారు చేపడుతున్న పనులకు మనుషులను, యంత్ర పరికరాలను పెంచినా సరే త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జాతరని ప్లాస్టిక్ రహిత జాతరగా, పర్యావరణహితంగా ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించడంతో పాటు కాటన్ సంచులు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రారంభం నుండే ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేస్తూ, ఫ్లెక్సీలు లేకుండా, పెయింటింగ్, క్లాత్ బ్యానర్లు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జాతరకు కొత్త శోభ తీసుకొచ్చే ప్రణాళికలు, ప్రయత్నం చేస్తున్నామన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూజాతరకు పక్కా ప్రణాళికతో విస్తృత ఏర్పాట్లు చేయాలని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. అన్ని సివిల్ పనులు ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్డు నిర్మాణాలు, మరమ్మతులు, విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జాతరకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జనవరి 30 నాటికి అన్ని పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వుంటూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతరను సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శభరిష్ , అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి శ్రీజ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్ దేవాదాయ శాఖ కమిషనర్, అధికారులు తదితరులు ను పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు పూర్తి చేయాలి

- విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- డిఆర్డిఓ మట్టపల్లి సంపత్ రావు




హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని డిఆర్డిఓ మట్టపల్లి సంపత్ రావు అన్నారు. బుధవారం డిఆర్డిఏ కార్యాలయంలో సెర్ప్ అన్ని విభాగాల పై ఏపీఎం, సీసీలకు సమీక్ష నిర్వహించారు. ఇచ్చిన ఆదేశాలు పక్కన పెట్టి విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళా ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలన్నీ గ్రామైక్య సంఘాల సమన్వయ సహకారంతో అర్హత గల పేదలకు చేరవేయుటకు సీసీలు, ఏపీఎంలు కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే వివో ఏలు సీసీలు విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ డీపీఎంలు మునగాల దయాకర్, భవాని, అనిత, ఏపీఎంలు వీర్ల, వేణు, సురేష్, శ్రీనివాస్, సుధాకర్, అశోక్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గుండేటి కుమారస్వామి గోలి కొమురయ్య చంద శ్రీలత, సంపత్, రాజయ్య, కృష్ణమూర్తి, రమేష్, స్వామి, జిల్లాలోని అన్ని మండలాల ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హనుమకొండ నక్కలగుట్ట హరితకాకతీయ హెూటల్లో ప్రజా సంఘాల ప్రతినిధులు సమావేశమైనట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ ద్వారా ఓటర్లు నూతన ప్రభుత్వానికి అవకాశం కల్పించారు. ఏకధాటిగా 10 సంవత్సరాల కాలం పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన కేసిఆర్ పార్టీని ఓటర్లు ఓడించడం జరిగిందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చి, అధికారం పొందిందని 30 రోజులకే ప్రతిపక్షంలో కూర్చున్న భారాస పార్టీ రచ్చకెక్కి గగ్గోలు పెడుతున్నదని వ్యక్తం చేశారు. కేసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా వంచించిందో ఆత్మ విమర్శ చేసుకోలేక పోతున్నారని విమర్శించారు. వందల కొద్ది హామీలు ఇచ్చి, 10 సంవత్సరాలపాటు అధికారం ఉంటూ 5 శాతం హామీలను కూడా అమలు పరచలేకపోయిన బీఆర్ఎస్ పాలన వైఫల్యానికి ప్రజలు ఇచ్చిన తీర్పు అయిన ప్రజాస్వామిక గౌరవాన్ని ఆపార్టీ నేతలు గుర్తించక పోవడము పౌర సమాజము చింతించాల్సిన విషయమన్నారు. ఆగ్రహానికి గురైన బారాస పార్టీ నేతలు భాధ్యతాయుతంగా ప్రతిపక్ష స్థానంలో కూర్చొలేక పోతున్నారు. పైగా కాంగ్రెస్ అధికారాన్ని కూల్చుతామని బింకపు ప్రకటనలు చేస్తూ, ప్రజల ఆగ్రహానికి గురి అవుతున్నారని తెలిపారు.కొత్త ప్రభుత్వాన్ని నిందిస్తూ 6 గ్యారెంటీలు అమలు చేయడం లేదని అవాకులు, చివాకులు పేలుతున్నారు. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉద్యమకారులు ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని అర్థం చేసుకుంటునే ఉన్నారు. తొలిదశ, మలిదశ ఉద్యమంలో పనిచేసిన అనేక మంది ఉద్యమకారులు, మేధావులు, రైతు నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ప్రస్తుత ప్రభుత్వ ప్రతిపక్ష పార్టీల వైఖరిని సమీక్షించారు. ఎన్నుకున్న ప్రభుత్వాన్ని సజావుగా పరిపాలన చేయడానికి అవకాశం ఇవ్వాలని వారు అభిప్రాయ పడ్డారు. ప్రజలు నూతన ప్రభుత్వానికి 5 సంవత్సరాల అధికారం ఇచ్చారు. నిన్నటి వరకు పాలించి ప్రజల సొమ్ము అక్రమంగా దోచుకొని, దోపిడీ చేసుకున్న నాయకులకు ఎలాంటి హక్కు లేదని ఉద్యమకారులు నినదించారు. సరిగ్గా చెప్పాలంటే 40 రోజులు కాకముందే ఏమో ఆగమయిందని అడిగే హక్కులను గుర్తు చేయడం హాస్యకరమన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రకాల దోపిడీ, అవినీతి నిరంకుశ పాలనను అమలు చేసిన పార్టీకి ఇప్పుడే ప్రశ్నించే హక్కు లేదని వ్యాఖ్యానించారు. ప్రజా స్వామ్య ఓటింగ్ పద్దతిలో ప్రజల నుండి పాలన అధికారం పొందిన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నపరచాలని అస్థిర పరచాలని దుష్టశక్తులు ఎవరైనా ప్రయత్నించినా ప్రజలు క్షమించరని వివరించారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో జరిగిన దోపిడి, అవినీతిపై సరియైన ఎంక్వయిరీ చేయించి దోషులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, భూముల దందాలు, నాయకుల అక్రమ సంపాదనలు, ప్రభుత్వ ఆస్తుల పరాయికరణ, తెచ్చిన అప్పుల ఖర్చు వివరాలు, విద్యుత్ శాఖలో జరిగిన కుంభ కోణాలు మొదలగు వాటి గురించి న్యాయ విచారణ జరిపించి, దోషులకు సరైన శిక్ష వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దోపిడిదారులు అవినీతి పార్టీలు తిరిగి ఎన్నికల్లో తలెత్తకుండా చూసుకునే కనీస బాధ్యత ప్రజలపై ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను వక్రీకరించి, ఒక కుటుంబానికి ఆపాదించి రాయించుకున్న దానిని తిరిగి రాయాలని కోరారు. ప్రజలను శాశ్వతంగా బానిసలుగా మార్చడానికి నిరర్థకమైన, నిరుపయోగమైన సంక్షేమ పథకాల అమలు చేసి, రాష్ట్రాన్ని కుటుంబ వారసత్వ సంపదగా మార్చుకునే ప్రయత్నం చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని తిరిగి రాజకీయ భవితవ్యం లేకుండా చేయాలని కోరారు. త్వరలో రాబోతున్న పార్లమెంటు ఎన్నికలలో కూడా ప్రజలు దోపిడి నాయకులను, అవినీతి పార్టీలను తిరిగి పునర్జీవం పోసుకోకుండా చూడాల్సిన బాధ్యత విద్యార్థులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, ఉద్యమకారులపైనే ఉందని గుర్తు చేశారు. జిల్లాల నిర్మాణం కూడా అశాస్త్రీయంగా జరిగిన విషయాన్ని గుర్తు పెట్టుకొని జిల్లాలో మండలాలు ఒక శాస్త్రీయ పద్ధతులతో ఏర్పరచడానికి ఒక కమిషన్ వేసి పునర్నిర్మానం చేయవలసిన అవసరం ఉందని ఉద్యమకారులు తీర్మానించారు.కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సోమ రామమూర్తి, పుల్లూరు సుధాకర్, డాక్టర్ అనిక్ సిద్ధికి, చింత కింది కుమారస్వామి, సంగులాల్, దాసరి కృష్ణారెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ బాబురావు, రైతు నాయకులు బుచ్చిరెడ్డిబొమ్మినేని పాపిరెడ్డి, సోమిడు శ్రీనివాస్, ప్రముఖ ఉద్యమ ఉపాధ్యాయురాలు సుశీల, మంద వీర స్వామి, గోధుమల రాజు, కేడల ప్రసాద్, చాపర్తి కుమార్ గాడ్గే, ఐతమ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆస్పరెంట్ రాయపురం సాంబయ్య



మహబూబాబాద్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఇటీవల ప్రమాదానికి గురై మరణించిన కుటుంబాన్ని బుధవారం మహబూబాబాద్ పార్లమెంట్ ఆస్పరెంట్ రాయపురం సాంబయ్య పరామర్శించారు. మహబూబాద్ జిల్లా గూడూరు మండలం హము తండాలో ప్రమాదానికి గురై ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఆలస్యంగా సమాచారం తెలుసుకున్న సాంబయ్య వారి స్వగృహానికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలు నాయక్, కాంగ్రెస్ నాయకులు, పులిశెరు వెంకటేష్, రాయపురం సంపత్, పులిశెరు నర్సయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

- జెండా ఆవిష్కరించిన మహేందర్ మాదిగ




మరిపెడ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవికుమార్ మాదిగ అధ్యక్షతన బుధవారం మరిపెడ మండల పరిధిలో ముఖ్య నాయకులు సమావేశమైనారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ ముఖ్య అతిథులుగా వ్యవహరించి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో మరిపెడ మండల కమిటీనీ ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రతీ మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. మరిపెడ మండలంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత విస్తరింపజేయాలని నూతన కమిటీ సభ్యులను కోరారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ జరగబోతుందన్నారు. అందువల్ల ప్రతి మాదిగ బిడ్డ ఉద్యమంలో కీలక భూమిక పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో దుప్పెల్లి అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిశాగాంటి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పోలేపాక యల్లయ్య మాదిగ, ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు తప్పెట్ల ఉపేందర్, తప్పెట్ల కిరణ్,సీమ సురేష్, బాష్పంగు రవి, మిడతపల్లి సైదులు,
దుడపాక వెంకన్న, జినక స్వామి మాదిగ, వంగూరి బాబు, అయినాల వెంకన్న, హనుమకొండ రంగన్న, వంగూరు మైసయ్య, బూషిపాక రాములు, తప్పెట్ల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో బుధవారం ఎస్ ఆర్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో ముగ్గుల, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహిం చారు. ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత పరుపాటు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం చదువుతో పాటు క్రీడల్లో పాల్గొని తమ తమ ప్రతిభను కనబరిచి ప్రతీ పోటీలో రాణించాలన్నారు. పోటీల్లో పాల్గొని విజేతలుగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వారి వెంట సర్పంచ్ దయాకర్ రావు, మురళి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం దర్గాలో జన్మదిన వేడుకలు

- హాజరైన మండల నాయకులు



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండలం అన్నారం దర్గాలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు కుమారుడు శ్రీ హన్స్ ద్వితీయ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మండల పార్టీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ లు కుందూరు రామ్ చంద్రారెడ్డి, జక్కుల వెంకట్ రెడ్డి, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మాజీ సర్పంచ్ ఎండీ ఉస్మాన్, ఎస్టీసెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, కో ఆప్షన్ అష్రఫ్ పాషా, పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చందు రామ్, మేడి ప్రశాంత్, ప్రశాంత్ లు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు.

# ఎన్నికల సన్నద్ధతలో వైసిపి అధినేత జగన్

– విపక్షాలకన్నా ముందుగానే శంఖారావం
–ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అనుచరగణం

విజయవాడ,జనవరి17 మరోమారు గెలుపే లక్ష్యంగా వైసిపి అధినేత, సిఎం జగన్ అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ.. అందుకు అనుగుణంగా అభ్యర్థులను మారుస్తూ ముందుకు సాగుతున్నారు. తెరపైకి కొత్తవారిని తీసుకుని వస్తున్నారు. షర్మిల రాకతో పాటు, జనసేన, టిడిపి కూటమితో పాటు బిజెపిలు కూడా ప్రత్యర్థులుగానే ఉండనున్నారు. వీరిని ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సి ఉంది. ఈ క్రమంలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రజల్లో వైసీపి వాదం బలంగా వ్యాప్తి చేయాలని జగన్ పక్కా ప్లాన్ చేస్తున్నారు. అందులో బాగంగా 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించ నున్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు చేస్తూ ఇన్‌ఛార్జులను నియమిస్తున్నారు. ఆఖరి నిమిషంలో ఒకట్రెండు తప్ప పెద్దగా మార్పులు ఉండబోవని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల నాటికి ఎలాంటి అసంతృప్తి లేకుండా సాఫీగా ఎన్నికలకు వెళ్లేందుకు ముందే అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఉన్నవారు ఉంటారు..పోయేవారు పోతారు..ఉన్నవారితోనే పోరాడాలనే పట్టుదలతో ఉన్నారు. దీనికితోడు తను నియమించిన వలంటీర్ల వ్యవస్థ బాగా పనిచేయగలదన్న ధీమాలో ఉన్నారు. అలాగే అన్ని కుటుంబాల కు అంతోఇంతో ఆర్థికసాయం అందినందున వారే తన ఓటు బ్యాంకుగా భావిస్తున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించామని దాన్నే జోరుగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఇంటింటికీ నేతలు వెళ్లి గతానికి ఇప్పటికి తేడాను వివరించాలని చెబుతున్నారు. వైనాట్ 175 నినాదాన్ని బలంగా వినించాలని చూస్తున్నారు. ఇప్పటికే వైఎస్‌ఆర్‌సీపీలో 59 మంది ఇన్‌ఛార్జులను నియమిస్తూ మూడు జాబితాలను విడుదల చేశారు. ఇప్పుడు నాల్గో జాబితాపై కసరత్తు చేస్తోంది. జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే నాటికి దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల నియామకాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వారంతా ప్రజల్లో ఉండాలని వైసీపీ నినాదమే జనంలో ఉండేలా చూస్తున్నారు. పొత్తులతో ప్రతిపక్షాలు ఇంకా చర్చల దశలో ఉన్నారు. ఇంకా అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేయలేదు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఖరారు చేసుకొని అభ్యర్థులను ప్రకటించే నాటికి అసంతృప్త రాగాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని వైసీపీ భావిస్తోంది. ఆ వివాదాలను చల్లార్చే పనిలో ప్రతిపక్షాలు బిజీ అవుతాయని అది తమకు బాగా కలిసి వస్తుందని అంటున్నారు. దాన్ని ప్రజలకు చూపించి న్యూట్రల్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. ఓవైపు షర్మిల కూడా దూసుకొస్తున్నారు. మరోవైపు టీడీపీ, జనసేన కూటమి ఇలా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగ ముందేఅభ్యర్థులు ఖరారు చేయడంతోపాటు, ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ ప్లాన్. పార్టీ నేతలంతా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగే టైంలోనే అధ్యక్షుడు జగన్ కూడా జిల్లాలు చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈక్రమంలో నోటిఫికేషన్‌కు ముందే ఎన్నికల సన్నద్ధతతో ముందుకు సాగనున్నారు. ఇందుకోసం జనవరి 25న భీమిలిలో ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. అధికారిక కార్యక్రమాలు తగ్గించుకొని పూర్తిగా పార్టీపైనే ఫోకస్ పెట్టబోతున్నారు. ఓవైపు బహిరంగ సభల్లో పాల్గొంటూనే పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల నేతలతో ముచ్చటించనున్నారు. సర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధుల తో సమావేశం కానున్నారు. నోటిఫికేషన్ వెలువడే నాటికి రోజుకు రెండు సభల్లో పాల్గొనేలా వ్యూహాన్ని జగన్ రచిస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్షాలు తీసుకొచ్చే మేనిఫెస్టుకు దీటుగా తాము అమలు పరిచిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. అదే టైంలో మరో

# పట్టణాలకు బయలుదేరిన ప్రజలు

– సరదాగా సాగిన సంక్రాంతి
– ముగ్గుల పోటీలు...కోడిపందాలు
సంబరంగా ముగిసిన వేడుకలు

కోనసీమ,జనవరి17: సంక్రాంతి పండుగ సంబరాలు ఆంధ్రాలో సరదాగా సాగింది. కనుమ, ముక్కనుమ ముగియడంతో ప్రజలు మళ్లీ పట్టణాల బాట పట్టారు. ముక్కనుమ ముగియడంతో బుధవారం నుంచే మళ్లీ పట్టణాలకు చేరుకునేందుకు పయనమయ్యారు. దీంతో రోడ్లన్నీ మళ్లీ వాహనాలతో రద్దీగా మారాయి. గత పక్షం రోజులుగా పల్లెల్లో రంగవల్లులతో కళకళలాడాయి. ముగ్గులు,ఎడ్ల పందాలు అలరించాయి. మహిళలు, చిన్నారులు ముగ్గులను తీర్చిదిద్దారు. సూర్యుడు దక్షిణాయం నుంచి ఉత్తరాయణంలో ప్రవేశించే శుభఘడియల్లో సంక్రాంతి సంబరాలు సరదాగా సాగాయాయి. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. హరిదాసులకు బియ్యం, కూరగాయలను ఇచ్చారు. చిన్నారులకు భోగి పళ్లు పోశారు. బొంగరాలు, గోలీలాటలు ఆడారు. గాలిపటాలను ఎగురవేశారు. సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా సంబరాలు జరుపుకున్నారు. పలుచోట్ల కూచిపూడి నృత్యప్రదర్శన, తప్పెట గుళ్ళ,దక్షిణ మధ్య రైల్వేవారి డప్పుల ప్రదర్శన, మహిళల సంప్రదాయక ప్రదర్శన, జానపద నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండగ గ్రామాలకు సరికొత్త శోభను తెచ్చిపెట్టింది. ఆయా గ్రామాలకు వచ్చిపోయే వాహనాలతో రహదారులు సందడిగా మారాయి. ఆర్టీసీ బస్సులు పండగ రోజు రద్దీని తలపించాయి. ఇళ్ల ముందు రంగవల్లులు, గొబ్బిళ్లు, ఏ ఇంట చూసినా పిండివంటల ఘుమఘుమలే కనిపించాయి. పల్లె, పట్టణం అని తేడా లేకుండా వాడవాడలా భోగి పండగను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా చేసుకొన్నారు. గ్రామాల్లో చూసినా హరిదాసులు, సన్నాయి మేళాలు, గంగిరెద్దుల ఆట, కోడి పందేల జోరుతో పండగ వాతావరణం ఉట్టిపడింది. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంక్రాంతి పండగకు ధాన్యరాశుల రాకతో రైతన్నలు ఆనందోత్సాహాలతో ఎద్దుల పందేలకు సై అంటే సై అంటూ బండలాగుడు పందేలకు శ్రీకారం చుట్టారు. పోలీసులు ఈసారి కోడి పందేలు సంప్రదాయంగా నిర్వహించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కత్తులు కట్టకూడదని గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అయినాకొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల జోక్యంతో కత్తులు కట్టి మరీ కోడి పందేలు నిర్వహించారు. గ్రామాలతో పాటు లంకల్లో పెద్దఎత్తున వీటిని ఏర్పాటు చేశారు. పందేలు చూడటానికి జనం పెద్దఎత్తున తరలివచ్చారు. పోలీసలు నిఘా ఫలితంగా ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. కొన్నిచోట్ల కత్తులుకట్టి కోడి పందేలు ఆడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. సంప్రదాయ ఆటలైన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, కుస్తీపట్లు, రాళ్లు ఎత్తటం, కోలాటం వంటివి ఆడారు. ఇకపోతే కోనసీమలో కోడిపందాల కారణంగా కోట్లు చేతులు మారాయని అంటున్నారు. సంప్రదాయం పేరిట యథేచ్ఛగా పందాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధుల అండతో జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు పెద్దఎత్తున చేపట్టారు. సంప్రదాయం ముసుగులో నిర్వహించిన పందేల్లో వేలాది కోళ్లు నేలకొరిగాయి. ఇదే సందర్భంలో పందెంరాయుళ్లు చెలరేగిపోయారు.

# నాగోబా జాతర సందడి

## గంగాజలం కోసం మెస్రం వంశస్థుల యాత్ర

### ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఆదిలాబాద్,జనవరి17: ప్రపంచంలోని అతిపెద్ద గిరిజన జాతరల్లో ఒకటైన నాగోబా జాతరకు మెస్రం వంశస్తులు అంతా సిద్దం చేస్తున్నారు. ఇందుకోసం అట్టహాసంగా ఆలయ ప్రారంభోత్సవ పూజలు ఇప్పటికీ ప్రారంభించారు. ఆదివాసీల ఆరాధ్య దేవుడు నాగోబాకు మెస్రం వంశస్థులు ఆలయ ప్రారంభోత్సవ పూజలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చిన మెస్రం వంశస్థుల సమక్షంలో పుష్యమి అమావాస్య రోజున నాగోబా దేవుడికి మహాపూజలతో జాతరం ప్రారంభం కానుంది. సర్పజాతిని పూజించడమే ఈ జాతర ప్రత్యేకత. పుష్యమి అమావాస్య రోజున తమ ఆరాధ్య దైవమైన నాగోబా పురివిప్పి నాట్యమాడుతాడని గిరిజనుల నమ్మకం. పాలు తాగి తమని ఆశీర్వదిస్తారని విశ్వాసం.ఏజెన్సీలో నాగోబా జాతర సందడి మొదలైంది. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఏటా పుష్యమాసంలో ఈ జాతర కోలాహలం కనిపిస్తుంది. ఇప్పటికే కెస్లాపూర్‌లో నాగోబా జాతర కోసం గంగాజలం యాత్ర ప్రారంభమైంది. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. నాగోబా దేవత మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం. మహాపూజ కోసం నిర్వహించే గంగాజలం తీసుకువచ్చేందుకు రావాలంటూ మెస్రం వంశస్తులు గ్రామంలో ప్రచారం చేస్తూ, రథంలో తిరుగుతూ వారం రోజులు ఆహ్వానిస్తారు. పుష్యమాసం అమావస్య రోజున గంగాజలంతో నాగోబాకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సమ్మక్క, సారలమ్మల తరువాత రాష్ట్రంలోనే పెద్దదైన నాగోబాకు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దేవాలయంగా నిలిచిపోనుంది. నాగోబా జాతరకు వచ్చే భక్తులకు, ఆదివాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నట్లు తెలిపారు. నాగోబా జాతర అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రులకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు పంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నిధుల విడుదలతో ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్నారు. దీంతో త్వరలో ప్రారంభమయ్యే నాగోబా జాతర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జాతర సమయానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. జాతరకు వచ్చే భక్తులతోపాటు మెస్రం వంశీయులకు శాశ్వతమైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పైపులైన్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. జాతరలో పూర్తిగా ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని గిరిజన సహకార సంస్థ ద్వారా కాగితపు సంచులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# కెసిఆర్‌కే ఎందుకు ఓటేయాలి

హైదరాబాద్,జనవరి17 లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో కేటీఆర్ తన సోషల్ మీడియా ఖాతాల్లో మరోసారి ప్రకటించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ టీమ్ కేసీఆర్‌కు ఎందుకు ఓటు వేయాలి.. అంటూ వినూత్న క్యాంపెయినింగ్‌కు తెర లేపారు. 16, 17వ లోక్‌సభ గణాంకాలను ఓ సారి పరిశీలిస్తే.. బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీలు తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం అవిశ్రాతంగా పని చేశాని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విధాలను ప్రశ్నించడం, డిమాండ్ చేయడంలో ఎంత బాగా పని చేశారో తెలుస్తుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్‌ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. 2024లో కూడా లోక్‌సభకు తెలంగాణ నుంచి బీఆర్‌ఎస్ నుంచే ప్రాతినిధ్యం ఉందన్నారు. నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం.. తెలంగాణ దళం.. మనమే..అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన లేదు

రాజన్న సిరిసిల్ల,జనవరి17 కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్‌ఎస్ పార్టీకి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్చుతారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలబోతుంది అని హెచ్చరిక చేయడం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేద్దాం అని మాట్లాడడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్‌ఎస్ కు లేదని స్పష్టం చేశారు. 39 మంది ఎమ్మెల్యేలు, శాసనమండలిలో మెజారిటీ సభ్యులతో బీఆర్‌ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని చెప్పారు.

# తిరుగు ప్రయాణంలో ప్రజలు

నల్లగొండ,జనవరి17: సంక్రాంతి పండుగకు వెళ్లిన జనం.. మళ్లీ పట్నం బాట పట్టారు. దీంతో రోడ్లపై వాహనాలు కిక్కిరిసిపోయాయి. వేకువజాము నుంచే పొగమంచు కారణంగా వాహనాల కదలికలో ఇబ్బందులు వచ్చాయి. పొగమంచు కారణంగా రోడ్లపై ముందుదారి కనిపించక ఇబ్బంది పడ్డారు. ఈ నేపథ్యంలో విజయవాడ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ నెలకొంది. సెలవులకు, పండుగకు సొంతూళ్లకు వెళ్లి, తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటుండడంతో విజయవాడ హైవే బిజీగా మారింది. దీంతో గత 2,3 రోజుల నుంచీ బోసిపోయిన హైదరాబాద్ రోడ్లు.. మళ్లీ జనసంద్రంగా మారాయి. సంక్రాంతి పండుగ సెలవులు ముగియడంతో జనం పల్లెల నుంచి పట్నం బాట పట్టారు. సొంతూళ్ల నుంచి హైదరాబాద్ కు ప్రయాణం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్– విజయవాడ హైవేపై వాహనాల రద్దీ భారీగా పెరిగి పోయింది. రద్దీ దృష్ట్యా పంతంగి టోల్ ప్లాజా, కొర్లపాడు టోల్ ప్లాజాల వద్ద అదనపు టోల్ చెల్లింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు సాధారణం కంటే హైవేపై రెట్టింపు వాహనాలు ప్రయాణిస్తున్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇక అటు సొంతూళ్ల నుంచి.. హైదరాబాద్ కు వచ్చే వారి కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

# ఎపి ప్రయోజనాలను విస్మరించిన జగన్

– అభివృద్ధిని పట్టని సిఎం: కాల్వ

అనంతపురం,జనవరి17: రాష్ట్ర విభజన తరవాత ఆంధ్రుల సంక్షేమాన్ని, రాష్ట్రాభివృద్ధిని టిడిపి కాంక్షిస్తుంటే అందుకు భిన్నంగా జగన్ రాష్ట్ర వినాశనాన్ని కోరుకుంటున్నారని టిడిపి నేత మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అవినీతికి కేరాఫ్‌గా ఉన్న జగన్ ప్రత్యేకహోదాతో పాటు ఇతర అంశాలను మాట్లాడడం లేదన్నారు. ఎపి సంక్షేమంపై మాట్లాడకపోవడం మరింత విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. విపక్షంలో ఉండగా రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని నిరంతరం అడ్డుకుంటూ వచ్చిన జగన్ ఇప్పుడు అధికారం చేపట్టాక పూర్తి సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వైకాపా నేతలకు ప్రతిపక్షనేత చందంబాబును విమర్శించే అర్హత లేదన్నారు. చంద్రబాబు హయాంలో టిడిపి ప్రభుత్వం ప్రతిసంక్షేమ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి నిర్వహిచిందని అన్నారు. వైకాపా ప్రవర్తిస్తున్న అరాచక ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలతో అరాచక పాలన సాగిస్తున్నాడని కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై హైకోర్టు చాలాసార్లు మొట్టికాయలు వేస్తున్నా జగన్ తీరు మారడంలేదన్నారు. జగన్ రెడ్డి దుష్టపాలనపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. ప్రజాస్వామ్యం పట్ల ఏమాత్రం గౌరవం లేని ముఖ్యమంత్రి నేతృత్వంలో కొంతమంది పోలీసు అధికారులు ప్రతిపక్ష పార్టీ నాయకులపైన, కార్యక్రమాలపైనా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సైకో జగన్ పాలన పోయి ప్రజలకు సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.

# నేటి ఎన్టీఆర్ వర్ధంతికి ఏర్పాట్లు

అనంతపురం,జనవరి17: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని ఈనెల 18నఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా టిడిపి నేతలు తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఉదయం ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహిస్తామన్నారు.పార్టీ శ్రేణులంతా అన్ని ప్రాంతాల్లో వర్ధంతిని ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గం కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిర్వహించాలన్నారు. ఇందుకోసం మెగా రక్తదాన శిబిరాలు,. ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు.

# మేనిఫెస్టోకు కాంగ్రెస్ కసరత్తు..

### సూచనలివ్వాలంటూ ప్రజలకు పిలుపు



దిల్లీ: ఈ ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్ తీవ్రంగా యత్నిస్తోంది. పార్టీ మేనిఫెస్టోలో ఎలాంటి అంశాలు చేర్చాలనే విషయంపై కసరత్తు చేస్తోంది. దీని రూపకల్పనలో భాగస్వాములు కావాలంటూ ప్రజలకు పార్టీ పిలుపునిచ్చింది.మేనిఫెస్టోను రూపొందించేందుకు ఏర్పాటుచేసిన కమిటీకి కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. కమిటీ సభ్యులు ప్రతి రాష్ట్రంలోని ప్రజలతో సంప్రదింపులు జరిపి సూచనలు సేకరిస్తారని ఆయన తెలిపారు. ఇది ప్రజల మేనిఫెస్టో అని అన్నారు. సూచనల కోసం ఈమెయిల్, ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు చిదంబరం వెల్లడించారు. వీటి ద్వారా దేశవ్యాప్తంగా వీలైనంత ఎక్కువమంది నుంచి సూచనలు స్వీకరిస్తామన్నారు.నేరుగా అప్‌లోడ్ చేయవచ్చని పార్టీ తెలిపింది. దీనిపై ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. "కాంగ్రెస్ కేవలం పార్టీ కాదు. ప్రజల గొంతుక. టాప్– డౌన్ విధాన రూపకల్పనను విశ్వసించదు. సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధానాలను తీసుకువస్తుంది. మేనిఫెస్టో ఎలా ఉండాలో సూచనల ద్వారా తెలియజేయండి" అని పోస్టు పెట్టారు.

# స్థిరంగా తమ్మినేని ఆరోగ్యం

సిపిఎం నేత పోతినేని సుదర్శన్ వెల్లడి



హైదరాబాద్,జనవరి17 సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఆయన త్వరగా కోలుకొని ప్రజా జీవనంలోకి వస్తారని పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం గురించి వైద్యులతో నేతలు మాట్లాడారు. హైదరాబాద్ ఎఐజి నుండి తమ్మినేని హెల్త్ కండిషన్ గురించి మీడియాతో వివరించారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందన్నారు. వైద్యానికి ఆయన స్పందిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తక్కువ మెడిసన్స్‌తోనే బిపి నార్మల్ అయ్యిందన్నారు. ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఆందోళనగా ఉందని వచ్చే వార్తలను ఎవ్వరూ నమ్మవద్దని చెప్పారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. మెడికేషన్‌కు ఆయన స్పందిస్తున్నారని, బిపి నార్మల్‌గా ఉందని వైద్యులు తమతో తెలియజేశారని అన్నారు. వైద్య బృందం నిరంతరం ఆయనను పర్యవేక్షిస్తుందన్నారు. వెంటిలేషన్‌ను ఎప్పుడు తీయాలనేది సీనియర్ డాక్టర్లు నిర్ణయిస్తారని తెలిపారు. తమ్మినేని ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందీ లేదని డాక్టర్లు స్పష్టం చేశారని అన్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన పడవద్దని చెప్పారు. వీరభద్రం త్వరగా కోలుకొని తిరిగి ప్రజా జీవితంలోకి వస్తారని తెలిపారు.

# నారా లోకేశ్‌ను కలిసిన భవకుమార్..

### తెదేపాలో చేరనున్న వైకాపా నేత



విజయవాడ: విజయవాడ నగర వైకాపా పార్టీ అధ్యక్షుడు బొప్పన భవకుమార్ ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిశారు.ఆయనతో పాటు అనుచరులు వైకాపాను వీడేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే వంగవీటి రాధా, కేశినేని శివనాథ్ (చిన్ని), గద్దె రామ్మోహన్ తదితర నేతలతో చర్చలు జరిపారు. బుజ్జగించేందుకు దేవినేని అవినాష్..తదితర వైకాపా నేతలు రంగంలోకి దిగినప్పటికీ.. ఆ పార్టీలో తనకు అడుగడుగునా అవమానాలు ఎదురయ్యాయని, అక్కడ కొనసాగలేనని తేల్చి చెప్పారు. ఎలాంటి షరతులు లేకుండానే తెదేపాలో చేరనున్నట్టు తెలిసింది. 2019లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి వైకాపా తరఫున గద్దె రామ్మోహన్‌పై భవకుమార్ పోటీ చేసి ఓడిపోయారు.ద

# అయోధ్య నుంచి బాబుకు ఆహ్వానం

అమరావతి,జనవరి17 అయోధ్య రామాలయంలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి రావాల్సిందిగా ఇప్పటికే అనేక మంది ప్రముఖులకు ఆహ్వానాలు వెళ్లాయి. ఇందులో రాజకీయ, సామాజిక, వివిధ రంగాల ప్రముఖులు ఉన్నారు. తాజాగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు కూడా అయోధ్యకు రావాలని ఆహ్వానం వచ్చింది. ఈనెల 22న అయోధ్య రామజన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ఠ వేడుక జరుగనుంది. ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా చంద్రబాబుకు శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు ఆహ్వానం పంపారు. మరోవైపు అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఈనెల 16 నుంచి ప్రారంభమయ్యాయి. 16 నుంచి 21 వరకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి. జనవరి 18న ఆలయ గర్భగుడిలో రామ్‌లల్లా విగ్రహాన్ని ఉంచనున్నారు. 22వ తేదీ మధ్నాహ్నం 12:20 గంటలకు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మొదలుకానుంది. మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగనుంది.

# ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అంబేద్కర్ విగ్రహం

– మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

విజయవాడ,జనవరి17 ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. గత పాలనలో అవమానాలు.. అవహేళనలు.. దాడులు.. చూశాం. సీఎం జగన్ వల్లే మేం రాజ్యాధికారం పొందగలిగాం. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం చెప్పారు. చెప్పినట్లుగానే రూ. 425 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కెనడాకు తగ్గిన భారతీయ విద్యార్థులు

ఇరు దేశాల మధ్య సంబంధాల ప్రభావం
86శాతం తగ్గుదల నమోదైనట్లు కెనడా వెల్లడి

ఒట్టావా,జనవరి17: దౌత్యపరమైన వివాదం కారణంగా కెనడాకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. భారతీయ విద్యార్థులకు సంఖ్యను కెనడా భారీగా తగ్గించినట్లు అధికారులు తెలిపారు. గతేడాది నాలుగవ త్రైమాసికంలో భారతీయ విద్యార్థులకు కెనడా జారీ చేసిన స్టడీ పర్మిట్ల సంఖ్య మూడవ త్రైమాసికంతో పోల్చితే ఏకంగా 86 శాతం తగ్గుదల నమోదయింది. గతేడాది డిసెంబర్‌లో కెనడా జారీ చేసిన స్టడీ పర్మిట్లను కేవలం 14,910 మందికి మాత్రమే అనుమతులిచ్చినట్లు కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ ఓ ప్రకటనలో తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో ఆ సంఖ్య 1,08,940గా ఉంది. గతంతో పోలిస్తే ఆ సంఖ్య దాదాపు 86 శాతానికి పడిపోయినట్లు మార్క్ చెప్పారు. భారతీయులకు స్టడీ పర్మిట్‌ల సంఖ్య త్వరలో పుంజుకునే అవకాశం లేదని మంత్రి పేర్కొన్నారు.


# రాజమౌళి కోసం మహేష్ బాబు మాస్టర్ ప్లాన్!


మరో మూడేళ్ల వరకు మహేష్ బాబు స్క్రీన్ మీద కనిపించరని అభిమానులు కూడా ముందుగానే ఫిక్సైపోయారు.. ఇండస్ట్రీలోనూ ఇదే టాక్ నడుస్తుంది. గతంలో ఒకే కోసం మహేష్ ఇంత టైమ్ ఎప్పుడూ ఇచ్చింది లేదు. మరి దీన్ని ఆయనెలా బ్యాలెన్స్ చేయబోతున్నారు..? వెకేషన్స్ వెళ్తారా.. మునపటిలా యాడ్స్ చేస్తారా..? అసలు వీటన్నింటికీ రాజమౌళి ఒకే చెప్తారా..? ఇదే ఇవాల్టి ఎక్స్‌క్లూజివ్..

రాజమౌళితో అనగానే అదేదో తమ హీరోలు జైలుకు వెళ్తున్నారనే రేంజ్‌లో బాధ పడిపోతుంటారు అభిమానులు. ఓ వైపు మా వాడి మార్కెట్ పెరుగుతుంది.. పాన్ ఇండియన్ స్టార్ అవుతాడనే ఆనందం ఉన్నా.. మూడేళ్ల వరకు లు రావనే బాధ కూడా ఉంటుంది. మహేష్ బాబు అభిమానుల్లోనూ అదే కనిపిస్తుందిప్పుడు. అందుకే గుంటూరు కారాన్ని ఆస్వాదిస్తున్నారిప్పుడు.

ఇక్కడ అసలు మ్యాటర్ ఏంటంటే.. మహేష్ బాబు వర్కింగ్ స్టైల్‌తో పోలిస్తే రాజమౌళి వర్కింగ్ బాగా డిఫెరెంట్. ఒక్కసారి మొదలుపెట్టాక సెట్‌నే జైల్లా మార్చేస్తుంటారు జక్కన్న. కానీ మహేష్ అలా కాదు.. ఓ షెడ్యూల్ అవ్వగానే ఫ్యామిలీతో పాటు వెకేషన్ వెళ్లొద్దాం.. కుదిర్తే ఓ యాడ్ చేసేద్దాం అనుకుంటారు. ఈ ఇద్దరూ ఎలా కలుస్తారనేది ఆసక్తికరంగా మారిందిప్పుడు. తల్లీ బిడ్డ న్యాయం అన్నట్లు.. డిస్టర్బ్ కాకుండా.. తన అలవాటు మార్చుకోకుండా రాజమౌళి కోసం మహేష్ బాబు మాస్టర్ ప్లాన్ రెడీ చేసారని తెలుస్తుంది. ఏడాదిలో 8 నెలలు షూటింగ్.. 2 నెలలు వెకేషన్స్.. ఓ నెల యాడ్స్ చేయాలని మహేష్ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇది నిజమో కాదో తెలియదు కానీ ప్లానింగ్ మాత్రం మైండ్ బ్లాక్ అయ్యేలా ఉంది.

సాధారణంగా రాజమౌళితో మొదలుపెట్టాక హీరోలకు ఇంకే ధ్యాస ఉండదు.. అలా ఉండే ఛాన్స్ కూడా ఇవ్వరు దర్శక ధీరుడు. మరి మహేష్ బాబుకు మాత్రమే అలాంటి ఆఫర్ ఇస్తారా అనేది ఆసక్తికరమే. 2024 సెకండ్ హాఫ్‌లో %యావీదీ%29 మొదలు కానుంది. ఎలా చూసుకున్నా కచ్చితంగా 2026 చివర్లో లేదంటే 2027లోనే ఈ రానుంది. మరి చూడాలిక.. ఏం జరగబోతుందో..?





# ఓజిలో పాటపాడనున్న పవన్ కళ్యాణ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ప్రజెంట్ పాలిటిక్స్ మీద ఆయన ఫుల్ కాన్సంట్రేట్ చేశారు. అందువల్ల, షూటింగులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఆయన షూటింగ్ చేయడం లేదు గానీ... ఆయనతో సినిమాలు చేస్తున్న దర్శక నిర్మాతలు సినిమా మీద వర్క్ చేయడం ఆపలేదు. పవన్ నటిస్తున్న క్రేజీ సినిమాల్లో 'ఓజీ' ఒకటి. దీని గురించి సంగీత దర్శకుడు తమన్ ఓ అప్డేట్ ఇచ్చారు.

వన్ కళ్యాణ్ స్టార్ హీరో. ఆయన హీరో మాత్రమే కాదు... ఆయనలో ఓ సింగర్ కూడా ఉన్నారు. ఆయనతో పాట పాడించాలని తమన్ ప్లాన్ చేస్తున్నారు. 'సాహో' ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న సినిమా 'ఓజీ'. ఆ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ 'ఓజీ' స్క్రిప్ట్ లో పవన్ గారి చేత పాడించడానికి చాలా అవకాశాలు ఉన్నాయి. మేం ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం' అని చెప్పారు.




# కలెక్షన్లలో నాసామిరంగా దూకుడు


కింగ్ నాగార్జున హీరోగా కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకత్వంలో తెరకెక్కి.. ఈ సంక్రాంతికి థియేటర్లలోకి వచ్చిన 'నా సామిరంగ' చిత్రం విడుదలైన మూడు రోజుల్లోనే కలెక్షన్లు పండిస్తోంది. బ్రేకీవెన్‌కి దగ్గరగా వచ్చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాసా చిట్టూరి ఈ సినిమాని నిర్మించారు. నాగార్జునకు జోడిగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో అల్లరి నరేష్, రాజ్ తరుణ్, మిర్నా మీనన్, రుక్సర్ థిల్లాన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా.. విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకుని.. విడుదలైన లిమిటెడ్ థియేటర్లలోనే భారీ కలెక్షన్స్ రాబడుతూ.. సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళుతోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం బ్రేకీవెన్ కి దగ్గరగా వచ్చినట్లుగా తెలుపుతూ.. మూడు రోజులకు ఎంత కలెక్ట్ చేసిందో అధికారికంగా ఓ పోస్టర్ విడుదల చేశారు.

ఈ పోస్టర్ ప్రకారం మూడో రోజు కూడా కిష్టయ్య కుమ్మేశాడు అనేలా కలెక్షన్స్ రాబట్టాడు. మొదటి రోజు 'నా సామిరంగ' సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 8.6 కోట్ల కలెక్షన్స్ రాబడితే.. రెండు రోజు రూ. 9.2 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ను రాబట్టి మొత్తంగా రెండు రోజులకు కలిపి రూ. 17.8 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ని రాబట్టినట్లుగా మేకర్స్ అధికారికంగా ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇక మూడో రోజు ఈ సినిమా రూ. 7.0 కోట్ల కలెక్షన్స్‌ను రాబట్టింది. మూడు రోజులకుగానూ ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా రూ. 24.8 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌ని రాబట్టినట్లుగా.. విడుదల చేసిన పోస్టర్‌లో మేకర్స్ తెలియజేశారు. 'నా సామిరంగ'కు లిమిటెడ్ థియేటర్లే లభించడంతో ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా తక్కువగానే జరిగింది. ఈ మూవీ రూ. 19 ప్లస్ కోట్ల షేర్ కలెక్షన్స్‌ని రాబడితే బ్రేకీవెన్ అయినట్లే. ప్రస్తుతం 3రోజులకి ఈ సినిమా రూ. 13 కోట్ల వరకు షేర్ రాబట్టినట్లుగా తెలుస్తోంది. అయితే ఇప్పటి వరకు పండగ ఈ సినిమాకు అడ్వాంటేజ్ అయింది. బుధవారం నుండి ఈ సినిమా రాబట్టే కలెక్షన్లే అత్యంత కీలకం కానున్నాయి. అయితే, పాజిటివ్ టాక్‌తో పాటు.. మరో వారం, పది రోజుల వరకు ఇతర సినిమాలేవీ లేవు కాబట్టి.. కచ్చితంగా 'నా సామిరంగ' బ్రేకీవెన్ అయ్యి, లాభాల బాట పట్టే అవకాశం ఉంది.

# క్లీంకార మీద అభిమానుల పాట

హీరో రామ్‌చరణ్–ఉపాసనల కుమార్తె క్లీంకారకు చిరంజీవి అభిమానులు తమ అభిమానాన్ని పాట రూపంలో తయారుచేసి పంపించారు. సంక్రాంతి సందర్భంగా ఆ పాటను తల్లి ఉపాసన విడుదల చేశారు. ప్రస్తుతం నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్న ఈ వీడియోను ఎక్కువమంది వీక్షిస్తున్నారు. 'కిలకిలా నవ్వింది క్లీంకార.. జగమంతా దీవించే మనసారా' అంటూ సాగే ఈ పాటను రఘు బెల్లంకొండ రాశారు. ధనుంజరు ఆలపించారు. 'చిన్నారి కోసం మేము అందించిన చిరు కానుక ఉపాసనకు నచ్చడం మా అదృష్టం' అని రఘు సంతోషాన్ని వ్యక్తంచేశారు. చిరంజీవి– అల్లు అరవింద్ కుటుంబ సభ్యులంతా బెంగుళూరులో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు






# ప్రభాస్ చిత్రానికి రాజాసాబ్ పేరు ఖరారు

ప్రభాస్ హీరోగా దర్శకుడు మారుతి రూపొందిస్తున్న చిత్రానికి 'రాజా సాబ్' అనే పేరు నిర్ణయించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో 'రాజా సాబ్' చిత్రాన్ని దర్శకుడు మారుతి రూపొందిస్తుండడంతో సినిమా మీద అందరిలోనూ ఆసక్తి నెలకొంది. సంక్రాంతి సందర్భంగా ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. వింటేజ్ లుక్‌లో లుంగీ కట్టుకున్న ప్రభాస్ అందర్నీ ఆకట్టుకుంటున్నారు. సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో 'డార్లింగ్' ప్రభాస్‌ను చూడడంతో అభిమానులతో పాటు సినిమా లవర్స్ అందరికీ ఫ్రెష్ ఫీల్ కలుగుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్‌ఫుల్ సినిమా చూడబోతున్న భావనని మారుతి కలిగించారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో 'రాజా సాబ్' ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. షూటింగ్ జరుపుకొంటున్న ఈ చిత్రానికి కార్తీక్ పళని సినిమాటోగ్రఫీని, తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. 'మగధీర', 'బాహుబలి' చిత్రాలకు వి.ఎఫ్.ఎక్స్ అందించిన కమల్ కన్నన్ ఈ సినిమాను వర్క్ చేస్తున్నారు.

# హనుమాన్‌ను మెచ్చుకున్న బాలయ్య

ప్రశాంత్ వర్మ ఏ ముహుర్తానా పట్టుబట్టి హనుమాన్ చిత్రాన్ని జనవరి 12న విడుదల చేశాడో గానీ సినిమా విడుదలైన మరుక్షణం నుంచి ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ మరోసారి తెలుగోడి సత్తాను వెలుగెత్తి చాటేలా చేస్తుంది. తాజాగా నటుడు బాలకృష్ణ చిత్రాన్ని వీక్షించి అభినందించారు. అద్భుతంగా ఉందంటూ చిత్రబృందాన్ని ఆకాశానికి ఎత్తారు. సినిమాను చూసిన వారు ఆకాశానికెత్తెస్తూ.. నటుల యాక్టింగ్‌కు, దర్శకుని ప్రతిభకు చేతులెత్తి నమస్కరిస్తున్నారు. ఈ చిత్రాన్ని చూసి బాలీవుడ్ నేర్చుకోవాల్సింది చాలా ఉందంటున్నారు. టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా నటించిన తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ హనుమాన్ తొలి తెలుగు సూపర్ హీరో సిరీస్‌గా ప్రశాంత్‌వర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన హనుమాన్ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. కాగా హనుమాన్ స్పెషల్ స్క్రీనింగ్‌కు బాలకృష్ణ హాజరయ్యారు. అద్భుతమైన సినిమా తెరకెక్కించిన ప్రశాంత్ వర్మపై ప్రశంసలు కురిపించాడు బాలకృష్ణ. ఈ సందర్భంగా బాలకృష్ణ, ప్రశాంత్ వర్మ, నిర్మాత నిరంజన్ రెడ్డి దిగిన ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. గౌరా హరి–అనుదీప్ దేవ్, కృష్ణ సౌరభ్ సంయుక్తంగా అందించిన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. హాలీవుడ్ స్థాయిలో డిజైన్ చేసిన విజువల్స్ సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్ తో పాటుగా బాలీవుడ్ లో, ఓవర్సీస్ లలో బాహుబలి, బీట్ చేస్తూ రికార్డు కలెక్షన్లు కొల్లగొట్టి ట్రేడ్ పండితులను సైతం ఆశ్చర్య పరుస్తుంది. రిలీజైన నాలుగు రోజుల్లో 100 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి ఔరా అనిపించింది. తాజాగా ఈ సినిమాను కన్నడ స్టార్ హీరోలు శివరాజ్ కూమార్, రిషబ్ షెట్టి, ధనుంజయ.. తమిళ ఇండస్ట్రీ నుంచి రాధిక, శరత్ కుమార్.. బాలీవుడ్ నుంచి మాధవన్, వివేక్ అగ్నిహోత్రి.. మళయాళ పరిశ్రమ నుంచి ఉన్ని ముకుందన్.. టాలీవుడ్ నుంచి బాలకృష్ణ, రవితేజ, రామ్ పోతినేని, మంచు విష్ణు, నారా రోహిత్, గోపీచంద్,ఆర్జీవీ, సాయిధరమ్ తేజ్, నాని, వరుణ్ తేజ్, రాఘవేంద్రరావు వంటి హీరోలు, దర్శకులు చిత్రయూనిట్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. బాలకృష్ణ ప్రత్యేకంగా షో వేయించుకుని మరి సినిమా తిలకించి ప్రశాంత్ వర్మను పొగడ్తల్లో ముంచెత్తారు.

